

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 13 మార్చి 2025 5 పేజీలు




### వేసవికాలంలో వడ దెబ్బలు తగలకుండా

## ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్యం, పంచాయతీ, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వేసవి కాలంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురయిన వాటిని వెంటనే ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, జనరల్ ఆసుపత్రులలో అవసరమైన మందులు, ముఖ్యంగా ఒ.ఆర్.ఎస్. పాకెట్‌లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేసవి కాలంలో చేయకూడనివి, చేయదలచినవి ప్రజలకు వివరించి విధంగా కరపత్రాలను ప్రచురించి పంపిణీ చేయాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో, ముఖ్యంగా ప్రజల రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలు ఏర్పాటుచేయాలని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కూడా ఏర్పాటు(మిగతా 2లో)



### విద్యార్థులకు కంటి అద్దాలు

## పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, మరియు కళాశాలలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దృష్టిలోపం ఉన్న 77 మంది విద్యార్థినిలకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఇటీవల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నేత్రపైరీక్షలు నిర్వహించగా అవసరమున్నవారికి కంటి అద్దాలను నేత్ర వైద్యులు తీసుకువచ్చారు. అనంతరం కలెక్టర్ విద్యార్థినిలకు కళ్ల జోళ్లు పంపిణీ చేశారు.అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ లోని కిచెన్,స్టోర్ రూం లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం జారీ చేసిన కొత్త



మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడుతూ, ఈ నెల 21 నుండి ప్రారంభం అయ్యే వార్షిక పరీక్షలో మంచి ప్రతిభ కనబరచి, ఉత్తమ మార్కులను పొందాలని,హార్డ్ వర్క్ చేయాలని తెలిపారు. స్కూల్ లో ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఆప్తమాలిస్ట్ డాక్టర్ రవీందర్,ఆర్బిఎస్కే డాక్టర్ మనోజ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి, ప్రిన్సిపాల్ విమలా దేవి, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా శ్రీనివాసుని కళ్యాణం

**సూర్య మోర్తాడ్**

మాంగల్యం తంతునానేనా లోకరక్షణ హేతునా అంటూ వేద పండితులు మంత్రోచ్ఛారణ చేస్తుంటే, నిత్య కళ్యాణ శోభితుడు, పద్మావతి శ్రీనివాసుని కల్యాణోత్సవం అత్యంత వైభవో పేతంగా నేత్రపర్వంగా జరిగింది. మోర్తాడ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక నవార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి, భూదేవి, సహిత శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని భక్తుల గోవింద నామాస్మరణల మధ్య వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవిలు చిన్న పల్లకి లో వెళ్ళి శ్రీనివాసుని ఎదుర్కొని రాగ భక్తులు గ్రామాభివృద్ధి కమిటీ, సభ్యులు రంగులు చల్లుకొని సంబరాలు

జరుప





ుకున్నారు. ఆలయ ఆవరణలో అందంగా అలంకరించిన కళ్యాణ వేదికపై యాగ్నికులు, మాధవా చార్యుల ఆధ్వర్యంలో వేదోక్తంగా కళ్యాణ ఉత్సవాలు నిర్వహించారు. పుణ్యా వచనం, యజ్ఞోపవీత ధారణ, పట్టు వస్త్రాల సమర్పణ, మాంగళ్య సూత్ర పూజ తదితర కార్యక్రమాలను కన్నుల పండుగల నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య శ్రీదేవి, భూదేవి, సహిత శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తలంబ్రాలు, ఉత్సవం అనంతరం ఉత్సవ మూర్తులను (మిగతా 2లో)

### వృద్ధురాలి కళ్ళలో కారం. కొట్టి

## బంగారు అపహరించిన మహిళ

**సూర్య ఎల్లారెడ్డి**

- 48 గంటల్లో కేసు చేదించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్

2లో



## అన్ని రంగాలలో మహిళలు రాణించాలి

### - జిల్లా జడ్జి సునీత కుంచాల

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో (మిగతా 2లో)



# వృద్ధురాలి కళ్ళలో కారం. కొట్టి
# బంగారు అపహరించిన మహిళ

**సూర్య ఎల్లారెడ్డి.**
వృద్ధురాలికి మాయమాటలు చెప్పి కళ్ళలో కారం కొట్టి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు, గుండ్లు దొంగిలించిన మహిళను బుధవారం స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. ఫిర్యాదు వచ్చిన 48 గంటల్లోనే కేసును చేదించి నిందితురాలి నుంచి సొత్తును రికవరీ చేశారు. ఈ దొంగతనానికి సంబంధించిన వివరాలను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ వెల్లడించారు. సిఐ రవీందర్ నాయక్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన కాశవ్వ 70 అనే వృద్ధురాలు ఈనెల 9న ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన వారంతపు సంతకు వచ్చింది. సంతలో కూరగాయలు కొనుక్కొని రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న తన గ్రామానికి ఆటోలో వెళ్లేందుకు బస్టాండ్కు వచ్చింది. పట్నంలోని గాంధీనగర్ చెందిన ఏశవ్వ 35 అనే కిలాడి మహిళ, వృద్ధురాలి ని వెంబడిస్తూ ఆమె వెనకాలే బస్టాండ్ కు చేరుకుంది. వృద్ధురాలు కాశవ్వతో మాటలు కలిపింది. దేవునిపల్లి గ్రామానికి వెళ్లాలంటే అంబేద్కర్ చౌరస్తా దగ్గర చాలా ఆటోలు ఉంటాయని తాను కూడా అటే వెళ్తున్నాను అని నమ్మబలికింది. ఏశవ్వను నమ్మిన వృద్ధురాలు ఆమెను వెంబడిస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకుంది. అక్కడే ఉన్న సి ఎస్ ఐ చర్చ్ వెనకాల నుండి వెళితే దేవునిపల్లి దగ్గర అవుతుందని ఆటో ఎక్కాల్సిన అవసరం లేదని వృద్ధురాలికి నచ్చ చెప్పింది. ఆమె మాటలు నమ్మిన వృద్ధురాలు కాశవ్వ ఆమె వెంట నడుస్తూ చర్చి వెనకాలకు చేరుకున్నారు. అప్పటికే తన వెంట తెచ్చుకున్న కారంపొడిని ఏశవ్వ వృద్ధురాలి కళ్ళలో చల్లింది. ఆకస్మిక పరిణామానికి లోనైనా కాశవ్వ తేరుకునే లోపే ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెలతాడు, తులం నర బంగారు గుండ్లను తెంపుకొని పారిపోయింది. తేరుకున్న వృద్ధురాలు అరవడంతో స్థానికులు గమనించి ఆమెని ఇంటికి చేర్చారు. కుటుంబీకులు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు తమదైన శైలిలో విచారణ జరిపి 48 గంటల్లో నిందితురాలను స్థానిక మార్కెట్లో అదుపులోకి తీసుకున్నారు. నిందితురాలు ఏశవ్వ ను విచారణ జరుపగా బంగారు పుస్తెలతాడు సంగారెడ్డి జిల్లా శంకరంపేట లో కుదువ పెట్టిందని, ముందస్తుగా 10 వేల రూపాయలు తీసుకుందని సిఐ వివరించారు. నిందితురాలు ఏశవ్వ ను విలేకర్ల సమావేశంలో ప్రవేశపెట్టి, ఆమె దొంగిలించిన బంగారు పుస్తెలతాడు, 10 వేలరూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు దొంగతనానికి పాల్పడిన నిందితురాలు ఏశవ్వను స్థానిక కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వ్యాపార సముదాయాల్లో గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ రవీంద్రనాయక్ ప్రజలను కోరారు. విలేకరుల సమావేశంలో ఎస్సై బొజ్జ మహేష్, ఏఎస్ఐ గంగారెడ్డి, సిబ్బంది అనిల్ గౌడ్, అర్చన ఉన్నారు.

# అన్ని రంగాలలో మహిళలు రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల విచ్చేయగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, అదనపు. కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, సమాజంలో సగభాగం అయిన మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ అద్భుతాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా పోటీపడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి మహిళ విద్య, క్రీడలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో అభివృద్ధిని సాధించాలని అభిలషించారు. మహిళలు తమ హక్కులను, బాధ్యతలను గుర్తెరిగి వాటిని కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే సమాజంలో సముచిత గౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు, వివిధ సంస్థల వారు అందిస్తున్న తోడ్పాటును పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. మోసాలకు, అన్యాయాలకు గురైన సందర్భాలలో న్యాయం కోసం పోరాడాలని అన్నారు. జిల్లా స్థాయిలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన మహిళలకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బీ, మహిళా కమిషన్ మెంబర్ సూదం లక్ష్మీ, డి.యం.హెచ్.ఓ రాజశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి స్రవంతి, డాక్టర్ ప్రతిమారాజ్, రిటైర్డ్ డీడబ్ల్యూవో సరళ, సి డి పి వో లు, సూపర్ వైజర్ లు , అంగన్వాడీ టీచర్లు గ్రామీణాభివృద్ధి శాఖా ఏ పి యం లు, సి సి లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడుఅర్థశాస్త్రంలో వర్క్ షాప్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కామారెడ్డి, కళాశాల సెమినార్ మందిరంలో గురువారం 'సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమలు– ఉద్యోగ అవకాశాలు' అనే అంశంపై బుధవారం రోజున ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ కార్యశాల సమగ్ర సమాచారంతో కూడినపోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి సెమినార్లు, వర్క్ షాప్ లు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులను పరిశోధనలు, అధ్యయనాలు వైపు



ప్రోత్సహించేందుకు, వివిధ విషయాలవారీగా కళాశాలలో వర్క్ షాప్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,రిసోర్స్ పర్సన్స్ గా రాజేష్ కుమార్ యాదవ్, అదనపు సంచాలకులు, ఇండియన్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సర్వీసెస్,హైదరాబాద్, యు.లాలునాయక్ ,జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల శాఖ,కామారెడ్డి, బి. తులసీదాస్ అడిషనల్ డైరెక్టర్, జిల్లా పరిశ్రమల శాఖ, కామారెడ్డి హాజరవుతారని అర్థశాస్త్ర విభాగాధిపతి వర్క్ షాప్ కన్వీనర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య, అక్కడమిక్ సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వప్రసాద్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ. జయప్రకాష్, అర్థశాస్త్ర, బోటనీ, హిందీ, గణిత,, రాజనీతి శాస్త్ర ఆచార్యులు డాక్టర్ గణేష్, డాక్టర్ రాజ్ గంభీరావు, డాక్టర్.దినకర్, డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఏ.రాజేందర్, డాక్టర్. చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

**సూర్య రెంజల్**
మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్నటువంటి రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూ ఉన్నాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి అయ్యేవరకు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని దీక్షలు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి లసిం గారి భూమయ్య అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తీర్పును అమలు చేస్తామని అసెంబ్లీలో చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తూ రెండు నాలుకల దోరణినిగా వేవరిస్తున్నారని అన్నారు. ఎస్సీల వర్గీకరణ అయేంతవరకు ఎటువంటి ఉద్యోగాల నియామకాలను చేపట్టొద్దని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోశెట్టి, బుజ్జి, సాయిలు, నాగయ్య, శంకర్, ఒడ్డేన్న, విజయ్, ఎర్రన్న తదితరులు ఉన్నారు.



## వేసవికాలంలో వడ దెబ్బలు తగలకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిరంతర నీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి సిబ్బందికి ఫైర్ సేఫ్టీ పై శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లోనే కాకుండా బాన్సువాడ లో సదరం క్యాంపు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, %ణజనూ% విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, %ు+వీ×ణజ%, పొల్యూషన్, మున్సిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా జరిగిన శ్రీనివాసుని కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

అక్కడే వేంచేయింప చేసి భక్తులకు, తలంబ్రాలను ప్రసాదంగా అందజేశారు. అనంతరం గ్రామంలో సాయంత్రం పల్లకి సేవ నిర్వహించి భక్తుల మంగళ హారతులను స్వామికి అందజేశారు. కళ్యాణం అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న కల్యాణ మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. అత్యంత వైభవ్వోదంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ, సభ్యులు, పుర ప్రముఖులు , ఆలయ అర్చకులు దప్పూరి ప్రవీణ్చార్యులు నంబుల గిరి బాబు పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ కార్యాలయములో ఏసీబి సోదాలు.

**సూర్య - మోపాల్,**
నిజామాబాద్ ఆర్టీఏ కార్యాలయములో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఏసీబీ అధికారుల బృందం బుధవారం మధ్యాహ్నం 12గంటలనుంచి తనిఖీలు



చేపడుతుంది. ప్రధాన గేటుకు తాళం వేసి సోదాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కార్యాలయం వెలుపల గల ఏజెంట్ల దుకాణాలు మూసివేశారు. ఈ కార్యాలయం పరిధిలో పలువురు అధికారులు ఏజెంట్ల ద్వారా పెద్ద ఎత్తున వసూళ్లు చేస్తున్నట్లు పిర్యాదులు వెల్లాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ సోదాలు చేపట్టినట్లు తెలుస్తుంది.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం బిక్నూర్ మండలం ర్యాగట్ల పల్లి గ్రామంలో లబ్ధిదారులు నాగి వనజ భరత్



ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన దానిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం పనులు ప్రారంభించాలని తెలిపారు. అర్హత గల వారిని గ్రామ సభల ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, లబ్ధిదారులకు ఉన్న ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. బిక్నూర్ మండలంలో 145 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీఓ రవికిరణ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 లో సత్త చాటిన దోంచంద యువకుడు

**సూర్య ఏర్గట్ల**
రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన 783 గ్రూప్ 2 పోస్టుల రాత పరీక్ష లో భాగంగా టీజీ పి ఎస్ సి విడుదల చేసిన ఫలితల్లో ఏర్గట్ల మండలం లోని దొంచంద గ్రామానికి చెందిన ఎర్ర అఖిల్ 430.807 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయి లో 6వ ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. దీనితో దొంచంద గ్రామస్తులు, అఖిల్ కుటంబ సభ్యులు, ఆయన బందుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అఖిల్ ను అభినందించారు.



# ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఐఇసి విభాగం తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఐఇసి విభాగం డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు కళాభారతి ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో అంగడి వాడి వర్కర్ పాత్ర కీలకమని అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ కి హెచ్ఐవి / సిఫిలిస్ పరీక్షలు జరిగేటట్టు చూడాలని ముందు హెచ్ఐవి పరీక్ష చేయడం




వలన తల్లి నుండి బిడ్డకు రాకుండా నివారించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీకి చూడాలని అని అన్నారు. అలాగే హెచ్ఐవి/ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ప్రతి ఒక్కరూ దాని భారిన పడకుండా ఉంటారని తెలియజేశారు. అలాగే ఈరోజు కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా, మహిళా సాధారికత, సుఖ వ్యాధులు మరియు చికిత్స, సఖి సేవలు, మహిళల ఆరోగ్యం, డ్రగ్స్ నివారణ మరియు హెచ్ఐవి సోకిన బాధితులకు ప్రభుత్వ సహాయాలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ %×జుజ% తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్, డిపిఓ పద్మజ, డిపిఎం భారతి సఖి సెంటర్ , సుధాకర్ ,%ణఔ% సుపరిండెంట్ భాస్కర రావు గారు మరియు సిబ్బంది, రాజేంద్ర కుమార్ విక్రమ్, రాణి లింక్ వర్కర్స్ డిఆర్పి సుధాకర్, సిబ్బందితో 300 అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు మరియు %జణూ% లు పాల్గొన్నారు.

## 2.24 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి బుధవారం దాడి చేసి పట్టుకున్నట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు.ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కడమంచి రవి తన ఇంటి ముందు మహీంద్ర గూడ్స్ వాహనంలో సుమారు 24 క్వింటాళ్ల 90 కిలోల పిడిఎస్ బియ్యన్ని అక్రమంగా నిల్వ చేశాడనే విశ్వసనీయ సమా చారం మేరకు నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆద్వర్యంలో పట్టుకొని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థి ని చితక బాదిన టీచర్

**సూర్య,భీమ్‌గల్**



క్లాస్ లో అల్లరి చేస్తున్నాడని అగ్రహానికి లోనైన టీచర్ అదుపు తప్పాడు. నిగ్రహం కోల్పోయిన అతను స్టూడెంట్ ను విచక్షణ రహితంగా చితక బాదాడు. భీమ్‌గల్ మండలం పల్లికొండ ఉన్నత పాఠశాల లో బుధవారం జరిగింది. తీవ్ర గాయల పాలైన స్టూడెంట్ తల్లి, తండ్రులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి లోకాయి నవీన్, మౌనిక కుమారుడు లోకాయి రిషి సెవెన్త్ క్లాస్ చదువుతున్నాడు. పాఠశాల లో ఫీజికల్ సైన్స్ చెబుతున్న టీచర్ భూమేశ్వర్ తన క్లాస్ లో అల్లరి చేస్తున్నాడని రిషిని తీవ్రంగా కొట్టాడు. తీవ్ర గాయల పాలైన స్టూడెంట్ ఇంటికి వెళ్లి తల్లి, తండ్రులకు విషయం చెప్పడంతో గాయలపాలైన రిషి ని పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయించారు. తన కుమారుడిని కొట్టిన సంగతి స్థానిక ఎంఈవో డీ. స్వామి కి పిర్యాదు చేసినట్టు తెలిపారు. విషయం గురించి ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ను వివరణ కోరగా తనకు విషయం తెలియదన్నారు. గాయపడిన స్టూడెంట్ తండ్రి ఫోన్ ద్వారా తెలిపినట్టు స్టూడెంట్ ఇంత తీవ్రంగా గాయపడినట్టు తెలియదని, తాను ఎంఈవో కు పిర్యాదు చేస్తానని చెప్పారు. స్టూడెంట్ రిషి ని అల్లరి చేస్తున్నాడనే కారణంతో తీవ్రంగా గాయపరిచిన టీచర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్యూఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెహమాన్ డిమాండ్ చేశారు. నేడు పాఠశాల లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రైతుల ఆందోళన

**సూర్య,భీమ్‌గల్**



మండలంలోని గోన్ గొప్పుల గ్రామానికి చెందిన రైతులు స్థానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల ఎదుట ఆందోళన చేశారు. ఫర్టిలైజర్ యజమానులు రైతులకు ఇచ్చిన విత్తనాలు సమయం మించిపోతున్నా మొలక రావడం లేదన్నారు. 120 నుండి 130 రోజుల్లో రావలసిన మొలక ( గింజ ) దాటి పోతున్నా రావడం లేదని కేవలం వరి పైరు పచ్చగానే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ యజమానులు శ్రీరామ, కావేరి కంపనీ పేరిట కూనరం రకం వరి విత్తనాలు స్థానిక రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. వీటిని కొనుగోలు చేసిన రైతులు పంట చేతికి వచ్చే సమయం దాటిపోతున్నా ఎలాంటి మొలక ( విత్తు ) కూడ రాక పోవడం తో నష్టపోయినట్టు గుర్తించారు. నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను నష్ట పోయేలా చేసిన ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు, కంపనీ లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన సుమారు వందమంది రైతులు ఆందోళన లో పాల్గొని, కావేరి, శ్రీరామ సీడ్స్ కాలి బ్యాగ్‌లను ప్రదర్శిం చారు. నట్టేటా మునిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు**

**సూర్య,ఎల్లారెడ్డి**



ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు అన్నారు బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ తల్లి ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేశారు . ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున రాస్తారోకోలు ధర్నాలు కార్యాలయాల ముట్టడి చేయడానికి వెనకాడబోమని తెలిపారు వీరికి బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మారావు, మండల అధ్యక్షుడు శివానందం, సంతోష్, కిష్టయ్య ప్రభాకర్ యాదయ్య గంగారం ఆగమయ్య పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మండలం పల్లికొండ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఏడో తరగతి విద్యార్థి లోకాయి రిషిత్ క్లాస్ రూమ్ లో అల్లరి చేస్తున్నాడని ఆగ్రహానికి గురవై ఉపాధ్యాయుడు విద్యార్థికి వివక్షణ రహితంగా చితకబాదాడు విషయం తెలుసుకున్న జిల్లా ఎన్ఎస్ఈ ఉపాధ్యక్షుడు సయ్యద్ రహ్మాన్ తీవ్రంగా ఖండించారు.ఈ విషయం పై మండల విద్యాశాఖ అధికారి డి.స్వామి తో ఫోన్ లో మాట్లాడి ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. చర్యలు తీసుకొని యెడల పాఠశాలలో ఆందోళన చేస్తామని జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు హెచ్చరించారు.

## భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈఓ బట్టు రాజేశ్వర్**

**సూర్య బాల్కొండ:**

ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల కోసం, వారిలో మార్పుకోసం ఏర్పాటు చేసిన భవిత విద్యావనరుల కేంద్రం సేవలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగపర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రత్యేక అవసరాలున్న చిన్నారుల కోసం, వారిలో మార్పుకోసం ఏర్పాటు చేసిన బాల్కొండ భవిత విద్యావనరుల కేంద్రం సేవలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగపర్చుకోవాలని ఆయన అన్నారు.. ఈ సందర్భంగా ఫిజియోథెరఫిస్ట్, ఉపాధ్యాయులు అందిస్తున్న శిక్షణ ద్వారా చిన్నారుల్లో గుణాత్మక మార్పులు వస్తాయన్నారు. ప్రతి రోజు ఇంటి వద్ద కూడా చిన్నారులకు తల్లిదండ్రులు వ్యాయామం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీస్ట్ ఇందిరా , ఐఈఆర్‌టీలు రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి. డీ, ఎచ్, ఎం, ఓ, రాజశ్రీ.

**సూర్య - మోపాల్,**

ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలు అందించింది. నిజమాబాద్ జిల్లాలో 1,277 మంది విద్యార్థులకు కంటి అద్దాలు సరఫరా చేసినట్లు డీ ఎచ్ ఎం ఓ రాజశ్రీ తెలిపారు. కంజరలోని సోషల్ వెల్ఫర్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాలు అందచేశారు. జిల్లా వ్యాప్తంగా ఆర్ బీ ఎస్ కే ఆధ్వర్యంలో అద్దాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి అశోక్, స్కూల్ ప్రిన్సిపాల్ విజయ, మేనేజర్ సచిన్, వైద్యులు మాదవి, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును ఊడ్చిన ట్రాఫిక్ పోలీసులు.

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలోని పూలాంగ్ చౌరస్తా లో బుధవారం లారీ, బైక్, డీ కొనగా బైక్ పై ఉన్న వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు బాధితుడిని అస్పత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా రోడ్డుపై ఉన్న గాజు పెంకులను ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఊడ్చేసి శుభ్రం చేశారు. వెంటనే స్పందించిన పోలీసుల తీరును పలువురు అభినందించారు.

## ఇంటి పన్ను బకాయిలు వసూలు చేపట్టాలి

**-లింగంపేట్ ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటి పన్ను బకాయిలు వసూలు చేపట్టాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకు పోయిన ఇంటి,కులాయి టాక్సీలను వంద శాతం వసూలు చేయాలని తెలిపారు.అంతే కాకుండా ఉపాధి కూలీల శాతం పెంచి వారికి పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి, ఏపీవో నరేందర్,ఈసి ముస్థాల పెద్దిరాజు,టెక్నికల్ అసిస్టెంట్లు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వీఆర్ఏల ముందస్తు అరెస్టు

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలానికి చెందిన వీఆర్ఏ లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.మండల వీఆర్ఏల అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ వీఆర్ఏ లు తలపెట్టిన గాంధీ భవన్ ముట్టడికీ వెళ్ళనివ్వకుండ మమ్మల్ని ముందస్తుగా అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు.జీవో నెంబర్ 81,85 ప్రకారం వారసులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,ముత్తేన్న, కమలాకర్,సాయన్న ,రవి,అల్లం,నరేష్ ,వినీష్ ,రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రోహిత్ డిమాండ్

**సూర్య కామారెడ్డి**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని %ూదీవూ% కామారెడ్డి జిల్లా కన్వీనర్ రోహిత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భ ంగా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ "విద్యారం గంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-




13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు %దీఇ,ూజ,ూ% బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ సంతోష్, ధనరాజ్, రాకేష్, విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది.

# బాధ్యతలు తీసుకున్న కామారెడ్డి ఆర్డీవో వీణ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి ఆర్డీఓ గా వీణ ఈ రోజు విధుల్లో చేరుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందించారు. అనంతరం నేరుగా జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని ఆర్డీఓ బాధితులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన దగ్గరికి ఎవరు వచ్చిన వారికి తగిన న్యాయం చేస్తామని ఈ సందర్భంగ ఆమె హామీ ఇచ్చారు. బాధ్యతలు తీసుకున్న ఆర్డిఓ ను డివిజన్ పరిధిలోని పలువురు తాసిల్దార్ ఆమె కలిసి అభినందనలు తెలియజేశారు.

# వీధి కుక్కల బెడదను నివారించాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో వీధి కుక్కల బెడదను నివారించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు కర్రోళ్ల రాజు గ్రామ ంపంచాయతీ కార్యనిర్వాహణ అధికారి మహేష్ గౌడ్ కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కలు పెరిగిపోయి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని, వెంటనే పట్టణంలో ఉన్న వీధి కుక్కల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# రెండో రోజుకు చేరుకున్న ఎంఆర్పీఎస్ నిరసన దీక్షలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రెండవ రోజు కామారెడ్డి లోని మున్సిపల్ ఆఫీసు ముందు నిరసన దీక్షలు చేయడం జరిగినది. ఆగస్టు ఒకటవ తారీకు రోజున భారత ఉన్నత న్యాయస్థా నం వర్గీకరణ ఇది న్యాయమైన అని సుప్రీంకోర్టులో తీర్పు ఇస్తూ భారత దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసినరు అదే రోజు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు అన్ని రాష్ట్రాల కంటే ముందు మన రాష్ట్రంలో అసెంబ్లీలో తీర్మానం చేసి వర్గీకరణను అమలు చేస్తానని మాట ఇచ్చినారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా దగా కోరు ముఖ్యమంత్రి మాలలకు తొత్తుగా పనిచేస్తూ గ్రూపు 1 గ్రూపు 2 గ్రూపు 3 నిమకాలకు ఆదేశాదిస్తూ వర్గీకరణను అన్నివేసే ప్రయత్నం చేస్తున్నారు వచ్చిన మాటను నిలబెట్టుకొని వర్గీకరణ చేసిన తర్వాతనే గ్రూప్ వన్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం మీ యొక్క మంత్రివర్గంలో మాదిగలకు ఇద్దరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కొత్తల్ల యాదగిరి ఉప్పల్ వాయి కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు సారం పల్లి కామారెడ్డి జిల్లా వికలాంగుల అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ గారు రాష్ట్ర వికలాంగుల ఉపాధ్యక్షురాలు నల్లబల్ల సుజాత కామారెడ్డి జిల్లా నాయకులు నయీముద్దీన్ జమాల్ భాయ్ సదాశివ నగర్ మండల్ వికలాంగుల అధ్యక్షులు నా రెడ్డి నల్లబల్ల నాగరాజు నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలు సాధించి,ఉన్నత శిఖరాలను అవరోధించాలి

## - ఎంఈఓ ఆంజనేయులు

**సూర్య రెంజల్**

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం పాఠశాల వీడ్కోలు సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంఈఓ పాల్గొని మాట్లాడుతూ.... మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అవరోధిస్తే వారి జీవితం బంగారుమయంగా ఉంటుందన్నారు. యువత మత్తు పదాలకు బానిస కాకుండా జాగ్రత్త ఉండాలన్నారు. మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు, గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ వీడ్కోలు సమావేశంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాబన్న, మాజీ ఎంపిటిసి,అధ్యక్షులు లింగన్న యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన అంతర్ జిల్లాల యువ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర మరియు మేర యువ భారత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే అంతర్ జిల్లాల యువ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల ఎస్బిఐ ట్రైనింగ్ సెంటర్లో విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్ జిల్లాకు చెందిన ఎంపిక చేయబడిన 30 మంది యువతీ యువకుల బృందము ఐదు రోజులపాటు నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని చారిత్రాత్మక ప్రదేశాలు మరియు కర్మాగారాలు ఇతర దర్శనీయ స్థలాలను సందర్శించి అక్కడి పరిస్థితులను వివరాలను అధ్యయనం చేశారు. మార్చి 8వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం మానసిక శారీరక శిక్షణ కార్యక్రమాలతో పాటు నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలోని ప్రఖ్యాత దర్శనీయ స్థలాల సందర్శన మరియు నిజామాబాద్ నగరంలోని పలు వ్యవసాయ క్షేత్రాల సందర్శన , చివరగా వ్యక్తిత్వ వికాస నిపుణులు మరియు నాయకత్వ నేర్పు శిక్షణ కార్యక్రమాల నిర్వహణతో పూర్తయింది. ఈరోజు కార్యక్రమం యొక్క చివరి రోజు కావడంతో పాల్గొన్న యువతీ యువకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్, ఎస్బిఐ శిక్షణ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహేష్, ఇతర ప్రభుత్వ అధికారులు మరియు నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలి

## - జిల్లా కార్యదర్శి సుధారాణి

**సూర్య రెంజల్**



నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న పరువు హత్యలు, అత్యాచారా లకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుధారాణి అన్నారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా114 దినోత్సవం లో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దేశ జనాభాలో సగం ఉన్న మహిళలపై నిత్యం ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న వధూవరులను పరువు హత్యల పేరుతో హత్యలు చేయడం ఘోరమైన చర్యని అభివర్ణించారు. ఐదు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల ముసలి వారి వరకు అత్యాచారాలకు గురికావడం జరుగుతుందన్నారు.స్త్రీలను రక్షించవలసిన ప్రభుత్వాల అసమర్థత వల్ల మహిళలపై రోజురోజుకు గోరాలు పెరుగుతున్నాయన్నారు. స్త్రీలు కుటుంబాన్ని, ఉద్యోగాలను నిర్వహిస్తూ మరో పక్క కొద్దిమంది స్త్రీ సంపాదించిన వాటిపై ఆదిపత్యం పురుషులు చలాయించడం,చిన్న ఉద్యోగం నుండి ఉన్నత ఉద్యోగం వరకు ఏదో రూపంలో స్త్రీలు వివక్షతకు గురవుతున్నారు.కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే సోషల్ మీడియాని అరికట్టకపోవడం వల్ల రోజు వాటిలో అశ్లీల దృశ్యాల వల్ల చిన్న పిల్లల సైతం చెడిపోతున్నారని,మద్యం ఏరులై పారుతున్న తాగిన వారు అనేకమంది స్త్రీలపై అనేక అఘాయిత్యాలకు పాల్పడిన సంఘటనలు నిత్యం కనిపిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా బోధన్ డివిజన్ కార్యదర్శి డి రాజేశ్వర్, జిల్లా నాయకులు ఎం నరేందర్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు మల్లవ్వ, అమూల్య, లలిత, గంగామణి, రాజమణి, పోసాని ,సాయిలు, లింబవ్వ వీరితోపాటు మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ది రామేశ్వర్ నగర్ గ్రామానికి చెందిన మందుగుల అంజయ్య అనే వ్యక్తి ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం నుండి మంజూరైన 23 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ లబ్దిదారుడికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేసుకుంటే ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని షబ్బీర్ అలీ చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గజ్జెల్లి దుర్గ బాబు.సర్పంపేట లింగం, మన్నె సాయి రెడ్డి, కృష్ణనగేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు

# రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయని, దీంతో వేలాది ఎకరాలలో పంటలు వేసిన రైతులు పంటలు ఎండిపోయి దీనస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం తక్షణం స్పందించి పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ జరగలేదని, కొద్ది మందికి మాత్రమే రైతు భరోసా డబ్బులు పడ్డాయని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయి రుణమాఫీ, రైతు భరోసా డబ్బులు చెల్లించాలని, వ్యవసాయ అధికారులచే ఎండిపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# షబ్బీర్ అలీకి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నేత షబ్బీర్ అలీకి కాంగ్రెస్ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో గెలిచి మంత్రి పదవులు చేపట్టి ప్రతి కార్యకర్తకు, ప్రజలకు అండగా ఎనలేని సేవలు ,నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పరంగా అహర్నిశలు కృషి చేసిన ఘనత షబ్బీర్ అలీకే దక్కిందన్నారు పదవిలో లేకున్నా ఎల్లప్పుడు ప్రజా సంక్షేమమే కోరుకోవడంతో పాటు నియోజకవర్గంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఆలయాలకు, పేద ప్రజలకు సొంత నిధులతో తన వంతు సహకారం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత 44 ఏళ్లగా కొనసాగడమే కాకుండా పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం కార్యకర్తల్లో, నాయకుల్లో మనోధైర్యం నింపుతూ ఇప్పటికీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా బలమైన క్యాడర్ తో తిరుగులేని నాయకుడిగా ఉన్న అపర భగీరథుడన్నారు ప్రస్తుత ఎమ్మెల్సీ స్థానాల్లో ఆయనకు అవకాశం ఇస్తారని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్



నాయకులు ఆశించారని ఎమ్మెల్సీ రాకపోవడంతో నియోజకవర్గ ప్రజల ఆశలు ఆవిరయ్యాయన్నారు ప్రజానాయకుడైన షబ్బీర్ అలీకి మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి మంత్రివర్గంలో సముచిత స్థానం ఇచ్చి ఆయన సేవలు ప్రభుత్వంలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కాంగ్రెస్ కార్యకర్తగా విన్నవిస్తు నియోజకవర్గ ప్రజల పక్షాన అభ్యర్థిస్తున్నామన్నారు.



## మత్స్యకారులు ఆర్థికంగ ఎదగాలి

### - జిల్లా మత్స్యశాఖ సంఘం అధికారి శ్రీపతి

**సూర్య,లింగంపేట్**

మత్స్యకారులు ఆర్థికంగ ఎదగాలని జిల్లా మత్స్యశాఖ సంఘం జిల్లా అధికారి శ్రీపతి అన్నారు.బుధవారం లింగంపేట్ మండలంలోని బయంపల్లి గ్రామ సమీపంలోని పటేల్ చెరువులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి నైపుణ్యత పరీక్షలో పాల్గొన్నారు.గ్రామానికి చెందిన 18 మంది మత్స్య కార్మికులకు వల విసరడం,ఈత కొట్టడం పొంది గుంజడం పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు కలిసికట్టుగా ఉంటూ నూతన సొసైటీని ఆర్థికంగా ముందు కు తీసుకువెళ్లాలన్నారు.త్వరలోనే మత్సకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.మత్స్య కార్మికులందరికి బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ గాధం సత్యనారాయణ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆడిటర్ శ్రీనివాస్,జిల్లా డైరెక్టర్ బేస సాయిలు,తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయికుమార్,మత్స్య సహకార సంఘం ఫీల్డ్ ఆఫీసర్ సురేష్,సిబ్బంది అత్తర్ అలీ,మాజీ ఎంపిటిసి పచ్చింటి సాయిలు, రవీందర్,శీను, సంతోష్,రాజు,సాయిలు, మత్స్య కార్మికులు ఉన్నారు.

## ఆర్ బి ఎస్ కె రాష్ట్రీయ్ బాల్ స్వస్త్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

**సూర్య బాల్కొండ**



అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కంటి పరీక్షలు నిర్వహిస్తోందని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. విద్యార్థుల్లో దృష్టి లోపాన్ని నివారిం చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం బాల్కొండ లోని మహాత్మా జ్యోతిబా పూలే విద్యార్థులకు నేత్ర వైద్య నిపుణులు గురురాజ్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్బీఎస్కె) కింద రెండు విడతలు మండలంలోని ప్రభుత్వ బడుల్లో శిబిరాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. కంటి పరీక్షల శిబిరాలు పది రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. మండలం లో ఇప్పటి వరకు సుమారు 68 మంది విద్యార్థులకు కంటి చూపులో ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలి పారు. వీరందరికి కంటి అద్దాల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ హైమావతి,ఆప్తమాలిజిస్ట్ గురురాజ్,ఆర్బీఎస్కె మెడికల్ ఆఫీసర్ సూర్య నారాయణ,ఏ ఎన్ ఎమ్ స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి 2005 ఒక వజ్రాయుధం లాంటిది సమాచార హక్కు ప్రతినిధుల సన్మాన సభలో ఆర్డీవో వీణ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి ఆర్ డి ఓ గా నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన కే.వీణ. ( డిప్యూటీ కలెక్టర్) గారిని కామారెడ్డి డివిజన్ పరిధిలోని ఆయా మండల ల %వీూా% ల సమక్షంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం మరియు జిల్లా ప్రతినిధులు ఆర్డీవో గారిని బుధవారం రోజునశాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కే వీన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అభివృద్ధి కొరకు నిర్వహిస్తున్న అనేక అవగాహన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని సహ చట్ట ప్రతినిధులను అభినందించారు. అలాగే కే వీణ సమాచార హక్కు చట్టం 2005 అవగాహన పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.సమాచారా హక్కు చట్టం 2005 అనేది పేదవాడికి ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు.అలాగే ప్రతి రెవెన్యూ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం 2005ను 100% అమలు చేస్తున్నామని తెలియజేస్తూ, ప్రజలు వారికి కావలసిన సమాచారాన్ని ఆయా రెవెన్యూ కార్యాలయాల ద్వారా పొందవచ్చునని తెలియజేశారు ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల గడువు లోపల సంబంధిత అధికారి సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్ మరియు కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్ కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు షబానా బేగం జిల్లా ప్రతినిధులు అన్వర్ గౌరీ,%ూ%. జమున,అస్మా తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన బోధన,భోజనం అందించాలి

### - ఎంపీడీవో లింగంపేట్

**సూర్య,లింగంపేట్**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం,బోధన అందించాలని లింగంపేట ఎంపీడీవో నరేష్ ప్రిన్సిపాల్ కు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటశాలలో పరిశుభ్రత పాటించాలని ఉద్యోగులకు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వీరి వెంట ప్రిన్సిపాల్ వెంకట్ రాములు అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

## 2.24 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి బుధవారం దాడి చేసి పట్టుకున్నట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు.ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కడమంచి రవి తన ఇంటి ముందు మహీంద్ర గూడ్స్ వాహనంలో సుమారు 24 క్వింటాళ్ల 90 కిలోల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేశాడనే విశ్వసనీయ సమా చారం మేరకు నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థి ని చితక బాదిన టీచర్

**సూర్య,భీమ్‌గల్**

క్లాస్ లో అల్లరి చేస్తున్నాడని ఆగ్రహానికి లోనైన టీచర్ అదుపు తప్పాడు. నిగ్రహం కోల్పోయిన అతను స్టూడెంట్ ను విచక్షణ రహితంగా చితక బాదాడు. భీమ్‌గల్ మండలం పల్లికొండ ఉన్నత పాఠశాల లో బుధవారం జరిగింది. తీవ్ర గాయల పాలైన స్టూడెంట్ తల్లి, తండ్రులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి లోకాయి నవీన్, మౌనిక కుమారుడు లోకాయి రిషి సెవెన్త్ క్లాస్ చదువుతున్నాడు. పాఠశాల లో ఫిజికల్ సైన్స్ చెబుతున్న టీచర్ భూమేశ్వర్ తన క్లాస్ లో అల్లరి చేస్తున్నాడని రిషిని తీవ్రంగా కొట్టాడు. తీవ్ర గాయల పాలైన స్టూడెంట్ ఇంటికి వెళ్లి తల్లి, తండ్రులకు విషయం చెప్పడంతో గాయలపాలైన రిషి ని పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయించారు. తన కుమారుడిని కొట్టిన సంగతి స్థానిక ఎంఈవో డీ. స్వామి కి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. విషయం గురించి ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ను వివరణ కోరగా తనకు విషయం తెలియదన్నారు. గాయపడిన స్టూడెంట్ తండ్రి ఫోన్ ద్వారా తెలిపినట్లు స్టూడెంట్ ఇంత తీవ్రంగా గాయపడినట్టు తెలియదని, తాను ఎంఈవో కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. స్టూడెంట్ రిషి ని అల్లరి చేస్తున్నాడనే కారణంతో తీవ్రంగా గాయపరిచిన టీచర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్యూఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెహమాన్ డిమాండ్ చేశారు. నేడు పాఠశాల లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్లను త్వరగానిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మండలంలోని ర్యాగట్ల పల్లిలో లబ్ధిదారురాలు నాగి వనజ భరత్ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన దానిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం పనులు ప్రారంభించాలని తెలిపారు.అర్హత గల వారిని గ్రామ సభల ద్వారా ఎంపిక చేయడం జరిగిందని,లబ్ధిదారులకు ఉన్న ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. మండలంలో 145 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎండలకు ఉపాధి కూలీలు జాగ్రత్త తీసుకోవాలి

### - ఎంపీడీవో నరేష్

**సూర్య,లింగంపేట్**

ఎండలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ ఉపాధి కూలీలకు సూచించారు.ఆయన బుధవారం మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ మందిరం వెనకాల ఉపాధి కూలీలు చేపడుతున్న మినీ ఫర్కులేషన్ ట్యాంక్,కన్నాపూర్ గ్రామంలో ఊట కుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రమైనందున ఉపాధి పనులకు ఉదయం ఏడు గంటలకు వచ్చి తొందరగా పని చేసుకుని ఎండ కాకముందే వెళ్లాలన్నారు.ప్రతి ఒక్కరికి 300 రూపాయలు కూలిపడే విధంగా కొలతలు ప్రకారం పని చేయాలన్నారు.కూలీలకు హాజరు తీసుకున్నారు. నర్సరీని పరిశీలించి నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను దక్కించాలని నిర్వాహకులకు తెలిపారు.వీరి వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్వక్,ఇంచార్జ్ ఈసి మూస్యాల పెద్ద రాజు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు మర్రి వెంకటేశం, పోల్కంపేట్,కన్నాపూర్,గ్రామాల ఉపాధి కూలీలు ఉన్నారు.

